నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిర్మల్

ఆదివారం 22 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 22, 2023 | NIRMAL | పేజీలు PAGES : 12




## సీఎం కేసీఆర్‌ను కలిసిన సత్యనారాయణ గౌడ్

**హైదరాబాద్‌లోని** ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌ను అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వీ.సత్యనారాయణ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపునకు సమష్టిగా కలిసి పనిచేయాలని కేసీఆర్ సూచించారు. భవిష్యత్‌లో సముచిత స్థానం కల్పిస్తానని సత్యనారాయణగౌడ్‌కు హామీ ఇచ్చారు.

*- నిర్మల్ చైన్‌గేట్, అక్టోబర్ 21*

# పేదోడికి ధీమా.. కేసీఆర్ బీమా..




## రాష్ట్రంలో 93 లక్షల కుటుంబాలకు వర్తింపు

- చరిత్రలో నిలిచిపోయే హామీ ఇచ్చిన సీఎం కేసీఆర్
- పేద, మధ్య తరగతి కుటుంబాలకు మేలు చేసేలా మ్యానిఫెస్టో

"**రైతన్నలకు అండగా** ఉండడానికి రైతుబీమా పథకాన్ని తీసుకొచ్చాం. ఈ పథకం కింద లక్షకు పైబడిన కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున అందించాం. బాధిత కుటుంబాలకు ఇప్పటివరకు రూ.5 వేల కోట్ల వరకు ఇచ్చాం. నేత, గీత కార్మికులకుకూడా బీమా తెచ్చినం. రాష్ట్రంలోని 93 లక్షల పైచిలుకు కుటుంబాలకు రేషన్‌కార్డులు ఇచ్చాం. తెల్ల రేషన్ కార్డులున్నవారికి వచ్చే ఏడాది మార్చి తర్వాత వందకు వంద శాతం ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి రైతుబీమా తరహాలో 'కేసీఆర్ బీమా.. ప్రతి ఇంటికీ ధీమా' పేరిట జీవిత బీమా కల్పిస్తాం. ప్రతి కుటుంబానికి బీమా కోసం అవసరమయ్యే రూ.3-4 వేలు ప్రభుత్వమే చెల్లిస్తుంది. దీనిని గవర్నమెంట్ ఏర్పడ్డ తర్వాత జూన్ నుంచి అన్ని అర్హత గల కుటుంబాలకు వర్తింపజేస్తాం. అన్ని కుటుంబాలకు ఒక రక్షణ కవచంగా ఇది ఉంటది." అని సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రకటన అనంతరం జరిగిన బహిరంగ సభలో పేర్కొన్నారు. ఈ పథకం ప్రతి కుటుంబానికి అండగా ఉంటుంది. ఇది చరిత్రలో నిలిచిపోయే పథకమని ప్రజలు చెబుతున్నారు. ఈ పథకం కింద ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో దాదాపు 7.50 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుంది.

*- మంచిర్యాల, అక్టోబర్ 21(నమస్తే తెలంగాణ ప్రతినిధి)*



### ప్రతి కుటుంబానికి ప్రయోజనం

సీఎం కేసీఆర్ సార్.. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ప్రకటించిన 'కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా' అనే పథకం పేదలకు మేలు చేసేలా ఉంది. రైతుబీమా తరహాలో ఏ కారణం చేతనైనా మరణిస్తే కుటుంబ సభ్యులకు రూ.5 లక్షలు బీమా ద్వారా అందిస్తారట. దీనికి సంబంధించిన ప్రీమియం డబ్బులు కూడా ప్రభుత్వమే చెల్లిస్తుంది. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు మేలు జరుగనుంది. అనారోగ్యం, ప్రమాదవశాత్తు ఇతర కారణాలతో మరణిస్తే రూ. 5 లక్షల బీమా సాయం అందనుంది.

*- కాకర్ల ప్రశాంత్, కజ్జర్ల, తలమడుగు మండలం*

.. మధ్యపేజీలో



బేల : బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే రామన్న

## మహిళలను ఓటు బ్యాంకుగానే చూస్తున్నారు

- ప్రతిపక్ష నాయకులు అతివల ఆత్మగౌరవానికిపాటు పడడం లేదు..
- ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న
- మసాల గ్రామంలో పెద్ద ఎత్తున బతుకమ్మ సంబరాలు

..8లో

## మీరే నిర్ణేతలు..

### నిర్మల్ జిల్లాలో యువత, మహిళా ఓట్లే కీలకం



- వీరిపై దృష్టి సారించిన అన్ని రాజకీయ పార్టీలు
- 18 నుంచి 39 ఏండ్లలోపు 3,78,533 మంది
- అన్ని నియోజకవర్గాల్లో పురుషుల కంటే మహిళలే అధికం
- జిల్లావ్యాప్తంగా మహిళా ఓటర్లు 3,66,683 మంది

**కేంద్ర ఎన్నికల సంఘం**(సీఈసీ) ఓటర్ల జాబితాను విడుదల చేసింది. నిర్మల్ జిల్లావ్యాప్తంగా 7,11,190 మంది ఉండగా.. ఇందులో పురుష ఓటర్లు 3,44,458 మంది, మహిళలు 3,66,683, ఎన్ఆర్ఐలు 17, థర్డ్ జెండర్స్ 49, సర్వీస్ ఓటర్లు 930 మంది ఉన్నారు. ప్రధానంగా కొత్తగా ఓటు నమోదు చేసుకున్న వారి నుంచి 39 ఏండ్లలోపు వారు 3,78,533 మంది ఉన్నారు. మహిళలతోపాటు యువత కూడా అధికంగా ఉండడంతో అభ్యర్థుల భవితవ్యం వీరి చేతుల్లోనే ఉంది. వీరే రాజకీయ నేతల తలరాతను మార్చనున్నారు. మహిళల, యువత మద్దతును కూడ గట్టుకునేందుకు అన్ని పార్టీలు పోటీ పడుతున్నప్పటికీ, బీఆర్ఎస్ పార్టీ ముందు వరుసలో ఉంది. కాగా.. కొత్త ఓటరు నమోదుకు ఈనెల 31 వరకు గడువు ఉండగా.. నామినేషన్ల స్వీకరణకు పది రోజుల ముందు వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. ఫలితంగా యువ ఓటర్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

*- నిర్మల్, అక్టోబర్ 21(నమస్తే తెలంగాణ)*

.. మధ్యపేజీలో

## మీ త్యాగాలకు సెల్యూట్

- పోలీస్ అమరుల సేవలు చిరస్మరణీయం
- కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి
- ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలో స్తూపం వద్ద నివాళి
- జిల్లాకేంద్రంలో పోలీసుల భారీ ర్యాలీ

..8లో



ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలోని పోలీస్ అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి, న్యాయమూర్తి, డీఎఫ్‌వో, డీఎస్పీలు